T MEDIA
తెలుగు డిజిటల్

శనివారం
25 జూలై 2026
సంచిక : 228
పేజీలు : 8
వెల : ₹ 5/-

# తపస్వి-క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

www.tmedia.net.in /tmediadigital

నిజం.. నిష్పక్షం.. నిరంతరం..

## మన దేశంలో మ్యాచ్... కానీ హోస్ట్ మాత్రం అఫ్ఘానిస్తాన్..

### ఇది కదా ట్విస్ట్ అంటే




జఫాన్ వేదికగా జరగబోయే ఆసియన్ గేమ్స్, 2026కు భారత పురుషుల క్రికెట్ జట్టును సిద్ధం చేసే క్రమంలో టీసీసీఐ ఒక సంకోత్మ, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఆసియా క్రీడలకు ముందు సెప్టెంటర్ నెలలో భారత్, అఫ్ఘానిస్తాన్ జట్టు మధ్య 3 మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్ జరగనుంది. అయితే ఈ సిరీస్‌కు సంబంధించిన అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమంటే..

**మన దేశ రాజధాని న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలోనే**

ఈ మ్యాచులు జరిగినప్పటికీ, ఈ సిరీస్‌కు అఫ్ఘానిస్తాన్ క్రికెట్ బోర్డ్ అధికారిక ఆతిధ్య జట్టుగా వ్యవహరించనుంది. అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో భారత గడ్డపై భారత జట్టుకే ప్రత్యర్థి జట్టు హోస్ట్‌గా వ్యవహరించడం ఇదే తొలిసారి కావడం విశేషం.

## టీమ్ రేసింగ్ విన్నర్ తృష్ణ సెయిలింగ్ క్లబ్



సికింధాటద్ క్లబ్ జీవియర్ స్టార్స్ యూత్ ఓపెన్ రెగట్టా అప్టిమిస్ట్ క్లాస్ టీమ్ రేసంగ్ విభాగంలో తృష్ణ సెయిలింగ్ క్లబ్ చాంపియన్‌గా నిలిచింది. మాన్సూన్ సాగర్‌లో గురువారం ఉత్సాహంగా సాగిన ఫైనల్ రేసులో కృష్ణ, అల్లిపపిన్ అంటోనీ, విరాట్, భైరుల్ అఫ్రెందిదీతో కూడిన తృష్ణ క్లబ్ స్థానిక తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్-1 జట్టుపై పై చేయి సాధించింది.

## 'విశ్వనాధ్ అండ్ సన్స్'పై క్లారిటీ ఇచ్చిన వెంకీ అట్లూరి..



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న అత్యంత ఆసక్తికర చిత్రాల్లో 'విశ్వనాధ్ అండ్ సన్స్' ఒకటి. తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్యకు జోడీగా యువ నటి మమితా బైజు నటిస్తుండగా, అగస్టు 14, 2026న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో దర్శకుడు వెంకీ అట్లూరి తాజా ఇంటర్వ్యూలో ఈ సినిమాపై చాలా రోజులుగా ప్రచారంలో ఉన్న ఒక ముఖ్యమైన విషయానికి క్లారిటీ ఇచ్చారు.

## 'చెన్నై లవ్ స్టోరీ'




'కలర్ ఫోటో', 'బేబీ' వంటి చిత్రాలతో ప్రేమకథలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన సాయి రాజేష్ కథ అందించిన తాజా చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ'. రవి నమ్మూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా నటించారు. ప్రేమలో విఫలమైన యువతి జీవితంలో మరో ప్రేమ ఎలా మార్పు తీసుకొచ్చిందనే అంతాన్ని దర్శకుడు భావోద్వేగాలతో చెప్పే ప్రయత్నం చేశారు.

## సీఎం విజయ్ చివరి సినిమాకి షాక్..






తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ నటుడిగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన చివరి చిత్రం 'జన నాయకన్' ప్రపంచవ్యాప్తంగా జూలై 23న గ్రాండ్‌గా విడుదలైంది. రాజకీయాల్లో పూర్తిస్థాయిలో అడుగుపెట్టే ముందు విజయ్ నటించిన చివరి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఆ అంచనాలకు తగట్టుగా బాక్సాఫీస్ వద్ద తొలి రోజు వసూళ్లు నమోదు కాలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. సెన్సార్ జాప్యం కారణంగా దాదాపు ఏడు నెలలు వాయిదా పడిన ఈ సినిమా విడుదలకు ముందే భారీ హైప్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా విజయ్ తొలి చిత్రం కావడంతో చెపట్టిన తర్వాత విడుదల్చిన టీరేరి చిట్టివ వంయతనాటు అవప్పందిన లోఎలా థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించినప్పటికీ, ఐతత్వం లో రాత్పరద వచంట్టారర్ మాత్రం అదే స్థాయి స్పందన కనిపించలేదు.

రైతు భరోసా నిధుల పంపిణీ
ఖమ్మం జిల్లాలో ప్లాన్ ▶2లో

భారీ వర్షాలు
అకాతమపండీ అలర్ట్ ▶3లో

సీఎం-కీసార్ 23వ విడత
రూ. 2,000 నేరుగా ఖాతాలోకే ▶4లో

ఆరోగ్య చిట్కా
చేపలలో నీరసం తగ్గాలంటే.. ▶7లో